

## ఎమ్మెల్యే గాంధీకి శుభాకాంక్షలు

శేరిలింగంపల్లిలో భారీ మెజార్టీతో గెలుపొందిన నియోజకవర్గ ఎమ్మెల్యే అరెకపూడి గాంధీని మంగళవారం మాదాపూర్‌లోని ఇజ్జత్ నగర్ కాలనీ బీఆర్ఎస్ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఇజ్జత్ నగర్ వార్డు సభ్యులు రాంచెందర్, మాదాపూర్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, డివిజన్ గౌరవ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, సీనియర్ నాయకుడు జంగయ్య తదితరులు ఉన్నారు. *– మాదాపూర్, డిసెంబర్ 5*

## గాంధీ గెలుపునకు కృషి చేసిన వారికి కృతజ్ఞతలు

### కార్పొరేటర్లు మంజులరెడ్డి, హమీద్ పటేల్

కొండాపూర్, డిసెంబర్ 5 : శేరిలింగంపల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ గెలుపునకు ప్రత్యేక్షంగా, పరోక్షంగా సహకరించిన ప్రతి ఒక్కరికి చందానగర్ డివిజన్ కార్పొరేటర్ మంజుల రఘునాథరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ప్రతిపక్షాలు ఎన్ని ప్రలోభాలకు గురి చేసినా నియోజకవర్గం అభివృద్ధికి అహర్నిశలు కృషి చేసిన గాంధీకి మద్దతుగా నిలవడం అభినందనీయమన్నారు.

**అభివృద్ధి, సంక్షేమాలకే జై కొట్టారు..**

శేరిలింగంపల్లి నియోజకవర్గం ప్రజలు అభివృద్ధి, సంక్షేమాల వైపు నిలిచారని కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ షేక్ హమీద్ పటేల్ అన్నారు. గాంధీ గెలుపునకు కృషి చేసిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతోపాటు గెలుపులో పాలుపంచుకున్న ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

## వ్యక్తి అదృశ్యం



రాము(ఫైల్)

జగద్గిరిగుట్ట, డిసెంబర్ 5 : ఇంటి నుంచి బయటికి వెళ్లిన వ్యక్తి తిరిగిరాలేదు. ఈ ఘటన జగద్గిరిగుట్ట పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. శ్రీనివాసనగర్‌లో నివాసముండే మోహన్‌బాబు ఇంజినీర్‌గా పనిచేస్తున్నాడు. అతడి తండ్రి రాము(50) ఓ ప్రైవేటు ప్రింటింగ్ ప్రెస్‌లో కార్మికుడిగా పని చేస్తున్నాడు. ఈనెల 2న రాత్రి ఇంటి నుంచి బయటకు వెళ్లిన రాము తిరిగి రాలేదు. ఫిట్స్‌తో బాధపడుతున్న అతడు తరచూ అనారోగ్యానికి గురై ఆలస్యంగా ఇంటికి చేరుకునేవాడు. ఈసారి మూడురోజులైనా ఇంటికి రాలేదు. స్థానికంగా వెతికినా ఆచూకీ దొరకలేదు. ఈమేరకు అతడి కుమారుడు మోహన్‌బాబు పోలీసులకు ఫిర్యాదు చేయగా.. మంగళవారం కేసు నమోదైంది.

## వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు పాటించాలి

### ఎస్పీహెచ్ఓ డాక్టర్ రేవతి

జూబ్లీహిల్స్, డిసెంబర్ 5 : మారుతున్న వాతావరణ పరిస్థితుల్లో జాగ్రత్తలు పాటించాలని అమీర్‌పేట్ ఎస్పీహెచ్ఓ డాక్టర్ రేవతి పేర్కొన్నారు. అకాల వర్షాలతో వ్యాధులు ప్రబలకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. యూసుఫ్‌గూడ బస్తీ దవాఖానను సందర్శించి వైద్య సేవలను పరిశీలించారు. ఈ సందర్భంగా డాక్టర్ రేవతి మాట్లాడుతూ.. బస్తీ దవాఖానలలో అందుతున్న నాణ్యమైన వైద్య సేవలను పేదలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. తాగు నీరు, ఆహారం విషయంలో జాగ్రత్తలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ చిన్మయి శ్రీరంగ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.


**COURT NOTICE**

**IN THE COURT OF THE HON'BLE II JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT AT HYDERABAD.**
**O.S.No. 4379 OF 2023**

**BETWEEN:**
Kasinadhuni Nagendranath & 2 Others ...*Plaintiff/s*

AND

1. All Concerned.
2. The Thahasildar, Shaikpet Mandal, Road No.2, Banjara Hills, Hyderabad. ...*Defendant/s*

Please take Notice that the above named Plaintiffs filed the above Suit vide No. O.S.No. 4379 of 2023, before the Hon'ble II Junior Civil Judge, City Civil Courts at, Hyderabad, against the defendants to declare them as Legal heirs of Late Kasinathuni Viswanath and his wife Late Kasinathuni Jayalakshmi, who died on 02-02-2023 and 26-02-2023 respectively, leaving behind the plaintiffs as their legal heirs and the said suit is posted on 20-12-2023 for your appearance and counter if any, therefore you are hereby called upon to appear either in person or through an advocate in the above said suit before the above said Court on 20-12-2023 at 10:30 am, failing which the suit will be decided on merits in your absence

**//BY THE ORDER OF THE HON'BLE COURT//**
**MASTAN VALI SHAIK,** Advocate
Flat No. G-1, Bharathi Nilayam Apartment, Women's Co-operative Society, Road No. 2, Jubilee Hills, Hyderabad, **Cell No. 9059886757.**


# ప్రతిపక్షం పవర్ ఏంటో చూపిద్దాం

- హామీల అమలుకై బరాబర్ కొట్లాడుదాం
- ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ



ఎమ్మెల్యే గాంధీకి శుభాకాంక్షలు తెలుపుతున్న హైదర్‌నగర్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస్‌రావు, డివిజన్ నేతలు




ఎమ్మెల్యే గాంధీకి శుభాకాంక్షలు తెలుపుతున్న చందానగర్ కార్పొరేటర్ మంజుల రఘునాథ్‌రెడ్డి తదితరులు

మియాపూర్, డిసెంబర్5: తమ ప్రభుత్వ హయాంలో నియోజకవర్గంలో చోటు చేసుకున్న అభివృద్ధి, నిరంతరం ప్రజా సేవలో తరించిన తనను ప్రజలు ఆదరించి ఆశీర్వదించి హ్యాట్రిక్ విజయాన్ని అందించారని శేరిలింగంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. మూడోసారి శాసన సభ్యుడిగా ప్రతిపక్షంలో ఉన్నందున ప్రజా సమస్యలపై, ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలుకై బరాబర్ కొట్లాడుతానని స్పష్టం చేశారు. ప్రజా సమస్యలను నిర్లక్ష్యం చేస్తే, అభివృద్ధిని విస్మరిస్తే ప్రజలతో కలిసి ప్రతిపక్షం పవర్ ఏంటో చూపిస్తానన్నారు. ఎన్నికలలో హ్యాట్రిక్ సాధించిన సందర్భంగా ఆయా డివిజన్‌ల కార్పొరేటర్లు నార్నె శ్రీనివాస్‌రావు, వెంకటేశ్ గౌడ్, మంజులరఘునాథ్‌రెడ్డి, డివిజన్ పార్టీల అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్లు, పార్టీ శ్రేణులు, కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో మంగళవారం ఎమ్మెల్యే గాంధీ నివాసానికి విచ్చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ గాంధీ మాట్లాడుతూ.. తన విజయం కోసం కృషి చేసిన పార్టీ శ్రేణులకు, ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ హామీలను అమలు చేయని పక్షంలో ప్రజలు పోరాటానికి సిద్ధం కావాలని గాంధీ పిలుపునిచ్చారు. పార్టీ శ్రేణులు, కాలనీ సంఘాల నేతలు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే గాంధీకి శుభాకాంక్షలు తెలుపుతున్న ఆల్విన్ కాలనీ కార్పొరేటర్ వెంకటేశ్ గౌడ్, పార్టీ నేతలు



మూడోసారి ఎమ్మెల్యేగా గెలుపొందిన అరెకపూడి గాంధీకి శుభాకాంక్షలు తెలుపుతున్న హఫీజ్‌పేట్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు బాలింగ్ లక్ష్మీగౌతంగౌడ్, డివిజన్ పార్టీ నేతలు, కార్యకర్తలు, కాలనీ వాసులు



గచ్చిబౌలి డివిజన్‌లో మెజార్టీ ఇచ్చి ఎమ్మెల్యే గాంధీ విజయానికి కృషి చేసిన డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబాను ఖాజాగూడలోని పార్టీ కార్యాలయంలో కలిసి శుభాకాంక్షలు తెలిపిన నాయకులు, పార్టీ శ్రేణులు *–శేరిలింగంపల్లి, డిసెంబర్ 5*

# క్షేత్రస్థాయి కార్యకర్తలకు కృతజ్ఞతలు

- పార్టీని నమ్ముకుని పనిచేసిన వారికి గుర్తింపునిస్తాం
- జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్



జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్‌ను అభినందిస్తున్న మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్‌రెడ్డి తదితరులు

బంజారాహిల్స్, డిసెంబర్ 5 : నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీని మరోసారి గెలిపించడంలో కార్యకర్తలందరూ క్షేత్రస్థాయిలో కష్టపడి పనిచేశారని, వారందరికీ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నానని జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అన్నారు. జూబ్లీహిల్స్ ఎమ్మెల్యేగా హ్యాట్రిక్ విజయం సాధించిన సందర్భంగా మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్‌రెడ్డి ఆహ్వానం మేరకు మంగళవారం మాగంటి గోపీనాథ్ ఆయన నివాసానికి వెళ్లి కార్యకర్తలతో కలిసి విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు, విష్ణువర్ధన్‌రెడ్డి అనుచరులు ఎమ్మెల్యే గోపీనాథ్‌ను శాలువాలు, పుష్పగుచ్ఛాలతో అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాగంటి మాట్లాడుతూ.. మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్‌రెడ్డితో పాటు ఆయన వర్గానికి చెందిన పలువురు కార్యకర్తలు తన గెలుపు కోసం కష్టపడి పనిచేశారని, పాత కొత్త నాయకుల మధ్య సమన్వయం తీసుకువచ్చేందుకు విష్ణువర్ధన్‌రెడ్డి మంచి కృషి చేశారని కొనియాడారు. పార్టీని నమ్ముకుని పనిచేసిన కార్యకర్తలకు తప్పకుండా గుర్తింపు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నేతలు సొహైల్, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే మాగంటికి అభినందనలు తెలుపుతున్న కార్పొరేటర్ రాజ్‌కుమార్ పటేల్, వివిధ డివిజన్ల నాయకులు

**మాగంటికి అభినందనల వెల్లువ**

జూబ్లీహిల్స్ ఎమ్మెల్యేగా మూడోసారి విజయం సాధించిన మాగంటి గోపీనాథ్‌ను పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు కలిసి శుభాకాంక్షలు తెలుపుతున్నారు. మంగళవారం వివిధ డివిజన్లనుంచి వందలాది మంది కార్యకర్తలు వచ్చి ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్‌ను కలిసి అభినందనలు తెలిపారు. కార్పొరేటర్ రాజ్ కుమార్ పటేల్‌తో పాటు వివిధ డివిజన్ల నాయకులు పాల్గొన్నారు.

జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్‌ను కలిసి శుభాకాంక్షలు తెలుపుతున్న నియోజకవర్గానికి చెందిన పాస్టర్లు



## హాస్టల్‌లో చోరీ

వెంగళరావునగర్, డిసెంబర్ 5: హాస్టల్‌లో ల్యాప్‌టాప్, సెల్‌ఫోన్ చోరీకి గురైన సంఘటన ఎస్ఆర్ నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఎస్ఆర్ నగర్‌లోని వీఆర్ మెన్స్ హాస్టల్‌లో విద్యార్థి హార్ధిక్‌రెడ్డి(22) ఉంటున్నాడు. సోమవారం కంప్యూటర్ కోర్స్ అనంతరం హాస్టల్ గదికి చేరుకుని తన ల్యాప్‌టాప్, సెల్ ఫోన్‌ను గదిలో పెట్టి మిత్రుడితో మాట్లాడేందుకు బయటకు వచ్చాడు. కొద్దిసేపటి తరువాత గదిలోకి వెళ్లగా తన ల్యాప్‌టాప్, సెల్‌ఫోన్లు కన్పించలేదు. దీంతో పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

### ఎన్నికల కోడ్ ముగియడంతో

## అభివృద్ధిపై బల్దియా దృష్టి

జూబ్లీహిల్స్, డిసెంబర్ 5 : ఎన్నికల హడావుడి ముగియడంతో అధికారులు అభివృద్ధిపై దృష్టి సారించనున్నారు. ఎన్నికల నేపథ్యంలో అభివృద్ధి పనులు నిలిచిపోయిన విషయం తెలిసిందే. కేంద్ర ఎన్నికల సంఘం అక్టోబర్ 9న ఎన్నికల ప్రవర్తనా నియమావళిని అమల్లోకి తెచ్చింది. దీంతో జీహెచ్ఎంసీ అధికారులు ఎన్నికల పనుల్లో తలమునకలయ్యారు. దీంతో యూసుఫ్‌గూడ సర్కిల్‌లో సుమారు రెండు నెలలుగా అభివృద్ధి పనులు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. గత వర్షాల నేపథ్యంలో మంజూరైన రోడ్లు అర్ధాంతరంగా ఆగిపోయాయి. కాగా, ఎన్నికలు ముగియడంతో సోమవారం ఎన్నికల కోడ్ ఎత్తివేస్తునట్లు కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. దీంతో బల్దియా అధికారులు ఇటీవల నిలిచిపోయిన అభివృద్ధి పనులతోపాటు కొత్తగా నిధులు తెచ్చుకోవాల్సిన అభివృద్ధి పనుల ప్రతిపాదనలపై దృష్టి పెడుతున్నారు. యూసుఫ్‌గూడ సర్కిల్లో పెండింగ్ పనులను ఒకటి రెండు రోజుల్లో పునఃప్రారంభిస్తామని ఈఈ రాజ్‌కుమార్ తెలిపారు.